ఏన్కూరు రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న నామా, చిత్రంలో వద్దిరాజు

కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు: నామా

వైరా టౌన్, మే 10: కాంగ్రెస్ మోసపు హామీలను, మాయమాటలను నమ్మొద్దని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ప్రజలను కోరారు. ఏన్కూరులో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. 420 మోసాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఏన్కూరు మండల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి నలుగురి బహిష్కరణ: లింగాల

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

ముదిగొండ, మే 10: మండలానికి చెందిన నలుగురు నాయకులను బీఆర్‌ఎస్ నుంచి బహిష్కరిస్తున్నట్లు జడ్పీ చైర్మన్, ఆ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజ్ తెలిపారు. ముదిగొండలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందున బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మీగడ శ్రీనివాస్ యాదవ్, నాయకులు బత్తుల వీరారెడ్డి, లంకెల బ్రహ్మారెడ్డి, నాయిని వీరనారయణలను పార్టీ నుంచి బహిష్కరించినట్లు చెప్పారు. ఇక నుంచి పార్టీతో వారికి ఎలాంటి సబంధమూ లేదని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, హరిప్రసాద్, మందరపు ఎర్ర వెంకన్న, పసుపులేటి వెంకట్, తోట ధర్మారావు, కోటి అనంతరాములు, బంక మల్లయ్య, పచ్చ సీతారామయ్య, కాజా, పంది శ్రీను, పాషా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి 20 కుటుంబాలు

కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన 20 కుటుంబాల సభ్యులు

తిరుమలాయపాలెం, మే 10: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గొలుసు ఉపేందర్ ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికీ మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు గులాబీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు, వర్గపోరు నచ్చక ఆ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. బీఆర్‌ఎస్ నాయకులు చీమా భూపాల్, మండల లింగయ్య, వీరయ్య, గడ్డం సాయి, ఆలేటి సాయి, రమేశ్, మురళి, జాల సందీప్, దొడ్డ గోపి, అల్లి రమేశ్, ఉప్పల నారాయణ, గోళ్ల సంజీవరావు, సంపసాల ఉపేందర్, సయ్యద్ నాగుల్‌మీర, గొలుసు ఉమేశ్, చిర్రా నగేశ్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సంపంగి శ్రీనివాస్**, S/o : **(లేటు) గురవయ్య, వయస్సు** : 26 సం||లు, **వృత్తి** : ప్రైవేటు ఉద్యోగి, **నివాసం** : ఇ.నెం. 2-2/2, జూపెడ గ్రామము, తిరుమలాయపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట్ల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, తిరుమలాయపాలెం మండల పరిధిలోని, జూపెడ రెవిన్యూ గ్రామములోని, జూపెడ గ్రామ పంచాయితి పరిధిలోని, జూపెడ గ్రామకంఠం నందు గల అసెస్మెంట్ నెం. 303, ఇ.నెం. 3-105, విస్తీర్ణం : 223.16 చ||గ|| లేక తత్సమానం : 186-58 చ||మీ|| విస్తీర్ణం గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న A.C. Sheet Roof House నిర్మాణ వైశాల్యం : 327.84 చ||అ||, A.C. Sheet Roof House (Including Toilets) నిర్మాణ వైశాల్యం : 484.45 చ||అ|| మరియు అంజుగల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్స్చర్స్ సహితముగా, **డాక్యుమెంట్ నెం.1614/2024** గల స్థిరాస్తికను హద్దులు : **తూర్పు**: యం.మల్సూర్ గారి ఇల్లు, **పడమర** : గ్రామ పంచాయితి రోడ్డు, **ఉత్తరం** : గ్రామ పంచాయితి రోడ్డు, **దక్షిణం** : యల్.వీరస్వామి గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

కారేపల్లి మోడల్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కారేపల్లి, మే 10: తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కారేపల్లి మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఫస్టియర్ ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశానికి పదో తరగతి పాసైన విద్యార్థులు ఈ నెల 25 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో 40 సీట్ల చొప్పున భర్తీ చేయనున్నట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ సుచిత్ర**, W/o : **మోహన్**, **వయస్సు** : 23 సం||లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 1-183, ఏనకుంటతండ గ్రామము, తిరుమలాయపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట్ల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, తిరుమలాయపాలెం మండల పరిధిలోని, కాకరవాయి రెవిన్యూ గ్రామములోని, ఏనకుంటతండ గ్రామ పంచాయితి పరిధిలోని, ఏనకుంటతండ గ్రామకంఠం నందు గల అసెస్మెంట్ నెం. 242, ఇ.నెం. 1-183, విస్తీర్ణం : 379.54 చ||గ|| లేక తత్సమానం 317-34 చ||మీ|| విస్తీర్ణం గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న R.C.C. Roof House (Including Toilets) నిర్మాణ వైశాల్యం : 614.30 చ||అ||, A.C. Sheet Roof House నిర్మాణ వైశాల్యం : 161.47 చ||అ|| మరియు అందుగల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్స్చర్స్ సహితముగా, **డాక్యుమెంట్ నెం. 1241/2024** గల దాన స్థిరాస్తికను హద్దులు : **తూర్పు**: బి.నెహ్రూ గారి ఖాళీ స్థలము, **పడమర** : ఆర్. &బి రోడ్డు, **ఉత్తరం** : బానోత్ కిషన్ గారి ఖాళీ స్థలము, **దక్షిణం** : బి.నెహ్రూ గారి ఖాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ పెనుబల్లి, చింతకాని, వేంసూరు మండలాల్లో ప్రచారం నిర్వహిస్తున్న ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు

'నామా'కు భారీ మెజార్టీ తథ్యం

- రెండు లక్షల మెజార్టీ దాటించి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి
- గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించాలి
- ఇంటింటి ప్రచారాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు
- నమూనా బ్యాలెట్‌లో కారు గుర్తు చూపిస్తూ ఓట్ల అభ్యర్థన

తిరుమలాయపాలెంలో ఉపాధి హామీలకు కూలీల వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేవ్వరరావుకు భారీ మెజార్టీ తథ్యమని ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అలాగే, రెండు లక్షల మెజార్టీ దాటించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. ఖమ్మంలో లోక్‌సభ స్థానంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి, ఉపాధి హామీ పనుల వద్ద కూలీల దగ్గరకు వెళ్లి కారు గుర్తును, నమూనా బ్యాలెట్‌ను చూపించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని అమలుచేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలు కూడా గమనిస్తున్నారని అన్నారు. అందుకని వారు కూడా బీఆర్‌ఎస్ వైపే నిలుస్తున్నారని వివరించారు.

–నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మే 9

సత్తుపల్లి టౌన్‌లో..

వైరా రూరల్‌లో..

ఎర్రుపాలెంలో..

నామా కుమారుడి వాహనంలో పోలీసుల తనిఖీ

ఎర్రుపాలెం: పూజలు చేస్తున్న నామా కుమారుడు

చింతకానిలో..

సత్తుపల్లిలో..

చింతకానిలో..

చింతకానిలో..

ఖమ్మం శ్రీనివాసనగర్‌లో..

కేసీఆర్‌తోనే తండాల అభివృద్ధి

- వాటిని పంచాయతీలుగా మార్చిన ఘనత ఆయనదే..
- కారు గుర్తుకు ఓటేసి నామాను మెజార్టీతో గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి అజయ్‌కుమార్

రఘునాథపాలెం, మే 10 : తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి అభివృద్ధిలో పరుగులు పెట్టించింది గత కేసీఆర్ ప్రభుత్వమేనని, గిరిజనులే తమ ప్రాంతాలను అభివృద్ధి చేసుకునే సువర్ణావకాశాన్ని కల్పించారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గుర్తు చేశారు. ఖమ్మం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం రఘునాథపాలెం మండలం కొర్లబోడు తండా, రాంక్యాతండాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి తండాలో హైమాస్ట్ లైట్లు, గ్రామ పంచాయతీ భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, రెండు లేన్ల రోడ్ల వంటి అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క పథకం ప్రజలకు చేరవేసింది లేదన్నారు. ప్రజలు చైతన్యవంతులుగా ఈ విషయాన్ని గుర్తించి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లేసి అత్యధిక మెజార్టీ అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అజ్మీర వీరూనాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దినేని వెంకటరమణ, మాజీ సర్పంచ్‌లు మెంటెం రామారావు, అమాలీ, మాజీ ఎంపీపీ శాంత, పార్టీ ఉపాధ్యక్షుడు తాతా వెంకటేశ్వర్లు, తారాచంద్, సీతారాం, సురేశ్, పెంట్యా, దేవా, మీటునాయక్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి అజయ్‌కుమార్

ఓటు వేద్దాం.. గర్వపడదాం..

- ఎల్లుండి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- లోక్‌సభ ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్ జీ కోల్టే
- ఐడీవోసీ నుంచి పెవిలియన్ వరకు ఓటరు చైతన్య ర్యాలీ

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎన్నికల పరిశీలకుడు సంజయ్ జీ కోల్టే

మామిళ్లగూడెం, మే 10: వయోజనులందరూ ఓటు వేసి గర్వపడాలని ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ సంజయ్ జీ కోల్టే కోరారు. ఇందుకోసం ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 13న తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా 'ఓటరుగా నేను గర్వపడుతున్నాను. మరి మీరు..?' అనే నినాదంతో చేపట్టిన స్వీప్ బైక్ ర్యాలీని కలెక్టర్ వీపీ గౌతమ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రాలతో ఐడీవోసీ వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి మొదలన ఈ ర్యాలీ ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్‌కు చేరుకుంది. కలెక్టర్ వీపీ గౌతమ్, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, జిల్లా అధికారులు, సిబ్బందితో కూడిన ఈ ర్యాలీ.. ఓటు ప్రాధాన్యాన్ని వివరిస్తూ ముందుకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13న జిల్లాలో జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి: సీఈవో

మాట్లాడుతున్న కలెక్టర్

మామిళ్లగూడెం, మే 10: లోకసభ సాధారణ ఎన్నికల పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వికాస్‌రాజ్ సూచించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారులతో శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీసీలో ఖమ్మం నుంచి కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, డీఆర్వీవో సన్యాసయ్య, అధికారులు వినోద్, అరుణ, మీనన్, సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'సైలెన్స్ పీరియడ్' పాటించాలి: కలెక్టర్

మామిళ్లగూడెం, మే 10: ఈసీ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే వరకు ఉన్న సమయాన్ని సైలెన్స్ పీరియడ్‌గా పాటించాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఉల్లంఘించిన వారిపై చర్యలు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 12, 13 తేదీల్లో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని అన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పూర్తిచేయాలి


కౌంటింగ్ కేంద్రం వద్ద అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

ఖమ్మంరూరల్ మండలం పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను వెంటనే పూర్తిచేయాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. శుక్రవారం అక్కడి పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, తాగునీరు, విద్యుత్, కౌంటింగ్ టేబుల్స్, కౌంటర్లు, ఇతర సదుపాయాలకు సంబంధించి కొనసాగుతున్న పనులను పరిశీలించారు.

ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు: సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, మే 10: శాంతియుత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికల నిర్వహించేందుకు పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ సునీల్‌దత్ తెలిపారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర ఎన్నికల విధులపై సిబ్బందికి శుక్రవారం ఆయన దిశానిర్దేశం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండడంతో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాల గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ సిబ్బందికి వివరించారు. ఏడీసీపీలు ప్రసాద్‌రావు, నరేశ్‌కుమార్, ఏఎస్పీ అవినాష్, ఏసీపీ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు బంద్ చేయాలి: సీపీ

శనివారం సాయంత్రం 6 నుంచి 13వ తేదీ రాత్రి 10 గంటల వరకు మద్యం దుకాణాలు బంద్ చేయాలని సీపీ సునీల్‌దత్ సూచించారు. వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, కల్లు కంపౌండ్‌లు మూసివేయాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధి వరకూ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. బహిరంగ సభలు, ఊరేగింపులు, మైకు ప్రచారాలు నిషేధమని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలో ఆరుగురి నామినేషన్లు తిరస్కరణ

నల్లగొండ, మే 10: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఆరుగురి అభ్యర్థుల నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. మొత్తం 69 మంది అభ్యర్థులు 117 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా.. శుక్రవారం నల్లగొండలోని కలెక్టరేట్‌లో అధికారులను నామినేషన్లను పరిశీలించారు. పలు కారణాలతో ఆరుగురి అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించగా.. మిగిలిన 63 మంది అభ్యర్థులవి ఆమోదించారు. ఈ నెల 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది.

'ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి'

మధిర, మే 10: ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు సూచించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం మధిరలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ షఫీవుల్లా, సీఐ మధు, ఎస్సై సంధ్య, హెల్త్‌అసిస్టెంట్ రేవతి పాల్గొన్నారు.

వ్యక్తిపై పెట్రోల్ పోసి నిప్పు.. నిందితుడు పరారు

ముదిగొండ, మే 10: అక్రమ సంబంధం నేపథ్యంలో ఓ వ్యక్తిపై వరుసకు సోదరుడయ్యే మరో వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారరం.. మండలంలోని మేడేపల్లికి చెందిన పోగుల సైదులు నల్గొండలోని హుజూర్‌నగర్‌లో స్థిరపడ్డాడు. గ్రామంలోని బంధువుల ఇంట్లో ఓ దైవ కార్యక్రమం కోసం కుటుంబంతో కలిసి గురువారం గ్రామానికి వచ్చాడు. శుక్రవారం అతడు ఆ కార్యక్రమానికి హాజరైన సమయంలో అదే గ్రామానికి చెందిన అతడి పెదనాన్న కుమారుడైన పోగుల నర్సింహారావు ఒక్కసారిగా సైదులపై దాడి చేశాడు. బంధువులు వారిస్తున్నా వినలేదు. వెంట తెచ్చుకున్న పెట్రోలును సైదులుపై పోసి నిప్పంటించాడు. దీంతో సైదులుకు మంటలంటున్నాయి. స్థానికులు అతి కష్టమ్మీద మంటలార్పారు. 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. అయితే, ఓ మహిళతో అక్రమ సంబంధం విషయంలో సైదులుకు, నర్సింహారావుకు మధ్య గతంలో గొడవలయ్యాయి. కాగా, వాటి దృష్ట్యానే సైదులుపై నర్సింహారావు దాడిచేసినట్లు తమ ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం సైదులు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందనీ, నిందితుడు నర్సింహారావు పరారీలో ఉన్నాడని, బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నరేశ్ తెలిపారు.

సత్తుపల్లిలో జోరువాన

సత్తుపల్లి టౌన్, మే 10: సత్తుపల్లిలో శుక్రవారం జోరువాన కురిసింది. సాయంత్రం 3 గంటల నుంచి గంటన్నరపాటు కురిసిన వర్షానికి రహదారులన్నీ వరదతో నిండిపోయాయి. ప్రధానంగా ఉక్కపోతకు గురైన ప్రజలకు వర్షంతో ఊరట లభించింది. వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు కూడా రావడంతో ఎక్కడ పిడుగుపడుతుందోనని ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఉదయం నుంచి కొంతసేపు ఎండ...మరికొంత సేపు మబ్బులు కమ్ముకుని సాయంత్రం వర్షం కురిసింది.

కళాకారుడికి ఆర్థికసాయం

ఖమ్మం, మే 10: ప్రమాదవశాత్తూ కాలుకు దెబ్బ తగిలి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజా కళాకారుడు సాదు ఇజ్జగిరికి కళాసారథి డాక్టర్ నాగబత్తిని రవి రూ.10 వేల సాయం అందించారు. రవి తరఫున బోగా గిరి, మిమిక్రీ కళాకారుడు సుధాకర్, అజయ్ కలిసి శుక్రవారం ఇజ్జగిరికి అతడి నివాసంలో ఆ సాయం అందజేశారు.

పిల్లల పెంపకంపై నేడు అవగాహన సదస్సు

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 10: 'పిల్లల పెంపకం' అనే అంశంపై సెడార్ వ్యాలీ స్కూల్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని హార్వెస్ట్ స్కూల్‌లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కరస్పాండెంట్ రవిమారుత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ కనకదుర్గ పాల్గొననున్న ఈ సదస్సును చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'పృథ్వీ' వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు

మధిర, మే 10: ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు తనయుడు పృథ్వీతేజ వాహనాన్ని మండలంలోని ఆత్కూరు చెక్‌పోస్టు వద్ద అధికారులు తనిఖీ చేశారు. ఎర్రుపాలెం మండలంలో శుక్రవారం జరిగే ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వెళ్తుండగా ఆయన వాహనాన్ని తనిఖీ చేశారు. అధికారులకు పృథ్వీతేజ సహకరించారు.

ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక బస్సులు: డీఎం

మధిర, మే 10: పార్లమెంట్ ఎన్నికల విధులకు హాజరయ్యే ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ శంకర్‌రావు తెలిపారు. శుక్రవారం పీఆర్‌టీయూ నాయకులు విధుల్లో పాల్గొనే 400 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సత్తుపల్లి, ఖమ్మానికి స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన బస్సులను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం రూరల్, మే 10: మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ఉదయం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ క్రాంతి సింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ క్రాస్‌రోడ్ సబ్ స్టేషన్ నిర్వహణ పనుల రీత్యా దాని పరిధిలోని గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

మధుసూదన్‌రావుకు సండ్ర నివాళి


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, మే 10: కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన మట్టూరి మధుసూదన్‌రావు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి మధుసూదనరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కట్టా అజయ్‌కుమార్, పాలెపు రామారావు, దేవరపల్లి భాస్కరరావు, మట్టూరి శ్రీనివాసరావు, మద్దినేని సత్యనారాయణ, చెరుకూరి మోహన్‌రావు ఉన్నారు.